
కర్షకుడి కష్టం.. వరుణుడి కరుణ

కుంటలు తవ్వి.. వర్షపు నీటిని ఒడిసిపట్టి



ఈ చిత్రంలో కనిపిస్తున్న రైతు పేరు తిప్పయ్య. ఇతనికి 10 ఎకరాల పొలం ఉంది. అందులో నాలుగేళ్ల క్రితం రూ.10లక్షలు ఖర్చు పెట్టి, ఎకరా పొలం విస్తీర్ణంలో నీటి కుంటను తవ్వించుకున్నారు. తాజాగా కురిసిన భారీ వర్షాలకు అది నీటితో నిండి పోయింది. వాటిని డీజిల్ ఇంజిన్‌తో తోడుకుంటూ మిరప పంటను సాగు చేశారు.

ఉరవకొండ, విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం గడేకల్లు పరిసరాల్లోని భూములకు చాలా విలువ ఉంది. అయితే ఆ ప్రదేశంలో సాగునీటి సదుపాయం అంతంత మాత్రమే. ఈ నేపథ్యంలో కొందరు రైతులు పదారేళ్ల క్రితమే సొంతంగా పొలాల్లో వర్షపు నీరు ప్రవహించే మార్గానికి అనుగుణంగా వాటిని సొంత ఖర్చులతో తవ్వుకున్నారు. అవే నేడు వారి వ్యవసాయానికి బాసటగా నిలుస్తున్నాయి.



రైతు పేరు ఏకాసుందరున్న 4.5ఎకరాల పొలంలో 80సెంట్లలో రూ.6లక్షలు ఖర్చు పెట్టి కుంటను తవ్వించుకున్నారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావంలో కూడా ఇటీవల కురిసిన రెండు వర్షాలకు నీటి నిల్వ ఆశాజనకంగా చేరింది. మిరప పంటను సాగు చేసి, దర్జాగా తడులను అందిస్తున్నారు. పంట చేతికి వచ్చేంత వరకు నీరు సరి పోతాయని తెలిపారు.

40కి పైగా

ఆ గ్రామంలో సుమారు 40కి పైగా కుంటలు ఉన్నాయి. ఒక్కోటి 30 అడుగుల లోతు 50/60 అడుగుల వెడల్పు ఉంటాయి. ఒక్కో దానిని తవ్వుకోవడానికి సగటున రూ.6లక్షల వరకు ఖర్చు చేశారు. పెద్ద వర్షాలు కురిసాయంటే తమ గ్రామం పైభాగం పొలాల్లోని నుంచి వచ్చే నీరు కుంటల్లోకి వెళ్తాయి. అలా ఒకదాని తరువాత ఒకటి నిండుతాయి. ఒక్కో దాని పరిధిలో సగటున 6 ఎకరాల్లో రైతులు పంటలను సాగు చేస్తున్నారు. అవి ఒక్కసారి నిండితే పంట చేతికి వచ్చేంత వరకు సరిపోతాయి. విద్యుత్తు, డీజిల్ ఇంజిన్లతో నీటిని తోడుకుంటూ పంటలకు తడులు అందిస్తున్నారు. వర్షపు నీటిలో స్వచ్ఛత ఉండడంతోనే వీటిని తవ్వుకోవడానికి రైతులు ప్రాధాన్యం ఇచ్చారు. అంతేకాకుండా భూగర్భ జలాల పెరుగుదలకు ఉపకరిస్తున్నాయి. ఇలాంటి రైతులకు ఉద్యాన, ఉపాధి అధికారులు రాయితీలను వర్తింప జేస్తే ప్రయోజనకరంగా మారనుంది.

ఎల్‌నినో వేళ ఉపకరిస్తూ..

ఈ ఏడాది తీవ్ర వర్షాభావం నెలకొంది. నీటి లభ్యత ప్రశ్నార్థకం. వేసవిని తలపిస్తున్న వేళ వారం క్రితం కురిసిన భారీ వర్షాలకు ఆ గ్రామంలోని నీటి కుంటలు దాదాపుగా నిండాయి. రైతులు మిరప సాగును చేపట్టారు. ఈ ప్రయత్నం మిగతా ప్రాంత రైతులకు స్ఫూర్తిగా నిలువనుంది.

మేలుజాతి పశువుల ఫాం ఆకస్మిక తనిఖీ



జాఫర్ బాది జాతికి చెందిన గేదెను పరిశీలిస్తున్న అధికారులు

రొద్దం, న్యూస్‌టుడే: చోళేమర్రి గ్రామం సమీపంలోని హెబ్బేవు పొలంలో జాఫర్ బాది జాతికి చెందిన గేదె ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పొడవైన చెవులు, గంభీరమైన రూపంతో ఉన్న ఈ గేదె వీర్యానికి డిమాండ్ ఉంది. ఈ క్రమంలోనే ఇక్కడ మేలుజాతి పశువుల వీర్యనాళికలు తదితరాలను అక్రమంగా విక్రయిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో శుక్రవారం జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి బ్రహ్మావేద ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ క్రమంలో ఈ జాతి పశువుల ప్రత్యేకతలపై ఆరా తీశారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

మాదిగ కుల వధువరులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాదిగ కుల వధువరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', మాదిగ కుల వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, అక్టోబర్ 3న), రేపు (ఆదివారం, అక్టోబర్ 4న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91543 66099 & 80081 24449
ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ప్రయాణికుల భద్రతే ప్రామాణికం

అనంతపురం(అశోక్‌నగర్), న్యూస్‌టుడే: ఆర్టీసీ డ్రైవర్ల ద్వారానే సురక్షిత ప్రయాణం సాధ్యం అవుతుందనే ఉద్దేశంతో వారికి బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం అనంతపురం ఆర్టీసీ బస్టాండ్‌లో విధులకు వెళ్లే ముందు డ్రైవర్లకు బీఏసీ పరీక్షలు నిర్వహించారు. మద్యం తాగినట్లు ఎలాంటి ఆనవాళ్లు గుర్తించలేదు. విధుల్లో ఉన్న డ్రైవర్లు ప్రయాణికుల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇస్తామని ఆర్టీసీ అధికార యంత్రాంగం వెల్లడించింది.

గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీని అధిగమించడానికి ఉన్నతాధికారులు గుంతకల్లు డివిజన్ మీదుగా ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు డివిజన్ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తిరుపతి - సికింద్రాబాద్ మధ్య వారంలో ఓసారి వంతున రైళ్లు తిరగనున్నాయి. తిరుపతిలో రైలు (07421) ప్రతి ఆదివారం సాయంత్రం 4.30కు బయలుదేరి తాడిపత్రి మీదుగా గుత్తికి రాత్రి 9.23, గుంతకల్లు 10.00, ఆదోని 10.53కి వచ్చి సికింద్రాబాద్‌కు ఉదయం 7 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు (07422) ప్రతి సోమవారం సికింద్రాబాద్‌లో సాయంత్రం 4.15కు బయలుదేరి ఆదోనికి రాత్రి 9.33, గుంతకల్లుకు 10.40, గుత్తికి 11.23 కు వచ్చి తిరుపతికి ఉదయం 6.45కు చేరుకుంటుంది. ఇక మరో ప్రత్యేక రైలు తిరుపతి - విజయపుర మధ్య గుంతకల్లు మీదుగా ప్రయాణించనుంది. ప్రతి ఆదివారం రైలు (07419) తిరుపతిలో ఉదయం 8.15కు బయలుదేరి కడప, గుత్తి, గుంతకల్లు, బళ్లారి, హోసపేట మీదుగా ప్రయాణించి విజయపురకు రాత్రి 10.25కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు (07420) విజయపురలో ఆదివారం రాత్రి 11.35కు బయలుదేరి ఇదే మార్గంలో ప్రయాణించి తిరుపతికి మధ్యాహ్నం 2.15కు చేరుకుంటుందని అధికారులు వివరించారు.

మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్ భూమిపూజ రద్దు

ధర్మవరం: ధర్మవరం పట్టణం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఈ నెల 5న జరగాల్సిన మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్ భూమిపూజ రద్దు అయింది. కేంద్రజౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, రాష్ట్ర మంత్రులు లోకేశ్, సత్యకుమార్ యాదవ్, సవిత రానున్నారని రెవెన్యూ, చేనేతజౌళిశాఖ అధికారులు గురువారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం రద్దు అయినట్లు శుక్రవారం అధికారులకు సమాచారం అందింది.

పరిశుభ్రత మెరుగు..
గ్రామం బాగు
స్వచ్ఛతకు రాష్ట్రస్థాయి పురస్కారం



గ్రామంలో నిర్మించిన సోక్‌పిట్



ఇంటింటి వద్ద ఏర్పాటు చేసిన ఛాంబర్లు

యాడికి, న్యూస్‌టుడే: మండలంలోని వేములపాడు పంచాయతీ పరిధిలోని మజరా గ్రామం తిమ్మాపురం స్వచ్ఛతకు మారుపేరుగా నిలిచింది. ఒకప్పుడు మురుగునీటి పారుదల వ్యవస్థ లేక ఇళ్ల ముంగిటే మురుగు నిలిచి దుర్గంధభరితంగా ఉండేది. కనీసం నడవడానికి కూడా వీలులేని పరిస్థితి ఉండేది. కానీ గ్రామం రూపురేఖలు ప్రస్తుతం మారిపోయాయి. స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీ నిధులను వెచ్చించి మురుగు వ్యవస్థను మెరుగుపరిచారు. ఇంటింటికీ పైప్‌లైన్ ఏర్పాటు చేసి, ఆక్కడిక్కడ ఛాంబర్లను అమర్చారు. గ్రామం చివర మూడు మీటర్ల వెడల్పు మూడు మీటర్ల పొడవుతో కమ్యూనిటీ సోక్‌పిట్‌ను నిర్మించారు. ఇళ్ల నుంచి వెలువడిన మురుగు చేరేలా సోక్‌పిట్‌కు అనుసంధానించారు. ప్రస్తుతం గ్రామంలో ఎక్కడా నిండెడు నీరు పారబోసినా, పైపుల ద్వారా వెళ్లేలా మార్గాన్ని ఏర్పరిచారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థలాగ మార్చడంతో గ్రామస్థుల ఇబ్బందులు తీరాయి. విజయవాడలో శుక్రవారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రామ్‌గోపాల్‌రెడ్డి, ఏఈ దేవకుమార్ సీఎం చంద్రబాబు చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్నారు.

వివరాలిలా..

గ్రామం:	తిమ్మాపురం
ఇళ్లు:	45
జనాభా:	153
పురుషులు:	73
మహిళలు:	72
ఖర్చు చేసిన నిధులు (పంచాయతీ):	రూ.4 లక్షలు
ఆర్‌డబ్ల్యూఎస్:	రూ.60 వేలు

మురుగు జాడ లేదు



చాలా కాలంగా మురుగు సమస్యతో బాధలు పడ్డాం. కాలువలు లేకుండా పైపులైన్లు వేయడంతో గ్రామం పరిశుభ్రంగా ఉంది. ఎక్కడా మురుగు జాడ లేకపోవడంతో దోమల వ్యాప్తి తగ్గింది. - అనసూయ, తిమ్మాపురం

ఆలయ సమాచారం

కదిరి: శ్రీఖాద్రీ ఆలయంలో నేటి (శనివారం) ఉదయం 5 నుంచి 7 గంటల మధ్య అభిషేక, స్వర్ణకవచ సేవలు ఉంటాయి. 7 నుంచి 1.30 గంటల వరకు, తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది. భక్తుల రద్దీని బట్టి దర్శన సమయం మరింత పొడిగిస్తారు.

హిందూపురం డీఎస్పీగా రవిబాబు



హిందూపురం,న్యూస్‌టుడే: హిందూపురం డీఎస్పీగా అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో పనిచేస్తున్న రవిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మంగళగిరిలోని డీజీపీ కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక్కడ డీఎస్పీగా పనిచేసి ఎస్పీగా పదోన్నతి పొందిన మహేశ్‌ను అనకాపల్లికి బదిలీ చేశారు.

EENADU eClassifieds

EDUCATION

DMLT 2 సం॥ కోర్సుకు అడ్మిషన్లు. Q: Any ఇంటర్ పాస్. అర్హులైన వారికి స్టైపెండ్. Seeds కాలేజ్ ATP. 9100494926, 9440256034.

REAL ESTATE

PLOT FOR SALE

3, 4, సెంట్ల ప్లాట్లు, ఐఎమారు రోడ్డుకు & ప్రతిపాదిత రింగ్ రోడ్డుకు 500 మీటర్ల దూరంలో, తూర్పు, ఉత్తరం ఫేసింగ్ ప్లాట్లు 1 సెంటు 2,30,000/- & పడమర ఫేసింగ్ ప్లాట్లు 1 సెంటు 1,90,000/-. ఫోన్: 7093037333

JOBS

Cook Wanted: Cook required for a Clinic in Anantapur. Experienced Candidates Preferred. Contact: 9440785967

Wanted Patient Relations Officer & Reception (No Field Work): Min 1 Year Any Sales Exp Ph: -7337550168.

మహారాణిట్రైన్స్ & శానిటరీ స్టోర్లు నందు పనిచేయుటకు అనుభవం కల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (మేల్) కావలెను. జీతం 15,000/- + ఇన్సెంటివ్స్. బళ్లారి రోడ్, సాయిబాబాగుడి దగ్గర, ATP: 9848189744.

ప్రముఖ కంపెనీ ATPలో పనిచేయుటకు అనుభవం గల టీటీ కన్నడ,తెలుగు బాగా వచ్చినవారు మాత్రమే & టీటీ టెలికాలర్ కావలెను. Contact Cell Number: 8125169846.

ల్యాబ్స్ అమ్మకంలో 4-5 సం॥ల అనుభవం కల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ స్వరాజ్ ల్యాబ్స్ కొరకు గుత్తి, గుంతకల్లు, పత్తికొండ, విడపనకల్, గార్లదిన్నె, రామగిరి, BKS, కూడేరు మండలాలకు కావలెను. సెల్: 8065666556, 8374556667.

మా కంపెనీలోపనిచేయుటకు Computer Operator [illegible]

గమనిక [illegible]

8008709784

స్వచ్ఛతలో అనంతను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

71 మందికి అవార్డుల ప్రదానం



ఉత్తమ పురపాలిక అవార్డు అందుకుంటున్న తాడిపత్రి కమిషనర్ శివరామకృష్ణ, డీఈ రామప్రసాదరెడ్డి

అనంతపురం(అశోక్‌నగర్), న్యూస్‌టుడే: స్వచ్ఛతలో అనంతపురం జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుదామని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్లో స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు-2026లో భాగంగా జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. జిల్లా నీటిని పొదుపుగా వాడుకొని డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో దేశంలోనే నంబర్‌వన్‌గా ఉందన్నారు. మహాత్మాగాంధీని స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛత కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి అవార్డులు ప్రదానం చేశామన్నారు. గత సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాల ఆధారంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ థర్డ్ పార్టీ ఏజెన్సీ పరిశీలించిన అనంతరం విజేతలను ఎంపిక చేశామన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రాబోయే 3, 4 నెలల్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. అనంతరం వివిధ కేటగిరీల్లో అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమాదేవి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్, డీపీవో నాగరాజునాయుడు, కమిషనరు జస్వంతరావు, డీఆర్‌ఓ ఆయూబ్ హుస్సేన్ పాల్గొన్నారు.

కరవును రూపుమాపేందుకే రాయలసీమ ఉద్యాన హబ్



ద్రాక్ష తోటను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

కణేకల్లు న్యూస్‌టుడే : కరవును రూపుమాపి రైతింట సిరులు కురిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.లక్ష కోట్లతో మదనపల్లి వేదికగా రాయలసీమలో ప్రపంచ స్థాయి ఉద్యాన హబ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గోపులాపురం గ్రామంలో తెదేపా నాయకుడు ఆది ఉద్యాన క్షేత్రంలో ద్రాక్ష తోటను పరిశీలించి, అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమంతో ఉద్యాన పంటల సాగు కొత్త పుంతలు తొక్కి, సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగనుందని తెలిపారు. తద్వారా జిల్లాలో మూడేళ్లలో రూ.2,200 కోట్లు వ్యయం చేయనుండగా రాయదుర్గం నియోజకవర్గంలో పండ్ల తోటల పెంపకానికి రూ.200కోట్లు, రవాణా, మార్కెటింగ్ మరింత సులువుగా ఉండేలా రోడ్ల అభివృద్ధికి రూ.180కోట్లు ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మొదటి విడతలోనే కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాలు కలిపి ఒక క్లస్టరు ఏర్పాటు చేయడం శుభ పరిణామమని తెలిపారు. తెదేపా మండల కన్వీనర్ వన్నూరెడ్డి, నాయకులు ఆది, ఆనందరాజు, లాలెప్ప, రామక్రిష్ణ, నవీన్, సుదర్శన, జయరాం చౌదరి, గోపాల్‌రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిని నమ్మించి.. బంగారు కమ్మలతో ఉడాయించి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: కాళ్లు-చేతుల నొప్పులతో బాధపడుతున్న వృద్ధురాలికి వైద్యం చేస్తామంటూ నమ్మించిన ఇద్దరు దుండగులు ఆమె బంగారు కమ్మలతో ఉడాయించిన ఘటన సోమందేపల్లి ప్రధాన వీధిలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక మార్కెట్ రోడ్డులో శివమ్మ అంజనేయులు దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి కుమారులు లేరు. ముగ్గురు కుమార్తెలు ఉండటంతో కొన్నేళ్ల కిందట వారికి వివాహాలు చేసి అత్తింటికి పంపారు. పింఛను సొమ్ముతో ఈ వృద్ధ దంపతులు జీవనం సాగిస్తున్నారు. శివమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఇద్దరు గుర్తుతెలియని యువకులు ఆమె ఇంటి వద్దకు ద్విచక్రవాహనంలో వచ్చారు. భర్త బయటకు వెళ్లడంతో ఒంటరిగా ఉన్న ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుంటున్నట్లు మాటల్లో మభ్యపెట్టి వైద్యం చేసి, నొప్పులు తగ్గిస్తామని నమ్మించారు. ముందుగా ఫొటో తీయాలని చెవులకున్న బంగారు కమ్మలు తీసివేయాలని చెప్పడంతో శివమ్మ వాటిని తీసి కింద పెట్టింది. ఆ యువకులు వాటిని తీసుకొని ఉడాయించారు. వాటి విలువ రూ.లక్షన్నర ఉంటుందని బాధిత వృద్ధురాలు కన్నీటి పర్యంతమయ్యారు. కర్ణాటకకు చెందిన ద్విచక్రవాహనంగా పలువురు గుర్తించారు. సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో దుండగుల ఆచూకీని పోలీసులు గుర్తించలేకపోతున్నారు. బాధితురాలి [illegible]

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెనెసి మేడపిన్, సూర్యరావుపేట్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008, ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ షాహిన్షా హుస్సేన్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 99891 79786
ఆస్తి తనిఖీ కొరకు : 94945 26440

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) తో కలిపి సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible] డిమాండ్ నోటీసు తేది. 29-03-2025 ప్రకారం తేది.29-03-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము 1) రూ.40,45,894/- ... 2) రూ.84,54,123/- ... 3) రూ.61,06,568/- ... తేది.30.03.2025 నుండి [illegible]

[illegible]

చదరంగంలో క్రీడాకారుల ప్రతిభ

శ్రీహాకు రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం



పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా పెదవేగిలో శుక్రవారం ముగిసిన రాష్ట్ర స్థాయి అండర్-19 పాఠశాల క్రీడల చదరంగం పోటీల్లో జిల్లాకు చెందిన జి.శ్రీహా ప్రథమ స్థానం సాధించింది. వ్యక్తిగత విభాగంలో ఐదు రౌండ్లకు ఐదింటిలోనూ ఆధిపత్యం ప్రదర్శించి ఛాంపియన్‌షిప్ టైటిల్ సొంతం చేసుకుంది. లలిత్యా ఐదోస్థానంలో నిలిచింది. ఇద్దరూ ఈ నెల చివరి వారంలో ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో సుధీంద్ర జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఐదు రౌండ్లలో 4.5 పాయింట్లు సాధించారు. టీమ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో బాలికలు మొదటిస్థానం సాధించారు. రాష్ట్రస్థాయిలో వరుసగా మూడోసారి ఈ టైటిల్ సొంతం చేసుకోవడం విశేషం. బాలుర టీమ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అనంతపురం జిల్లాకు రెండోస్థానం దక్కింది. రాష్ట్రం నుంచి అండర్-19 విభాగంలో పది మంది జాతీయ పోటీలకు ఎంపిక కాగా... అందులో ముగ్గురు క్రీడాకారులు జిల్లా వాసులే కావడం గర్వకారణం. పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా పాఠశాల క్రీడల సమాఖ్య కార్యదర్శులు సత్యనారాయణ, రాధమ్మ, రాగేష్‌బాబు అభినందించారు.

రైతుల సంతోషమే లక్ష్యం



[illegible] కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్సీ రమాదేవి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రపంచ ఉద్యాన కేంద్రం ఒక చరిత్ర సృష్టించబోతోంది. దీని ద్వారా రైతులను అన్ని విధాల ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లి కేంద్రంగా సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు ప్రారంభించిన ఉద్యాన హబ్ కార్యక్రమాన్ని కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో వర్చువల్ విధానం ద్వారా వీక్షించారు. ఆ తర్వాత ఎంపీ, కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఈ తరహా హబ్ ఎక్కడా లేదన్నారు. సీమ చరిత్రలోనే ఇదొక కీలక మైలురాయి అని చెప్పారు. ఇతర రాష్ట్రాలకే కాదు, అనేక దేశాలకు ఉద్యాన పంటలను ఎగుమతి చేసేందుకు అవకాశం ఉందన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు ఈశ్వరయ్య, నరసింహమూర్తి, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ కొండన్న, రజక డైరెక్టర్ పరమేశ్వర్, నూరుబాషా కార్పొరేషన్ ఇమామ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు



ప్రమాదానికి గురైన బొలెరో వాహనం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కుందుర్పి మార్గంలో ద్విచక్రవాహనాన్ని ఢీకొని బొలెరో బోల్తాపడిన ఘటనలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం పాపంపల్లి గ్రామంలో బండలను దింపి బొలెరో వాహనం వస్తోంది. కుందుర్పి మండలం కదరంపల్లి నుంచి కళ్యాణదుర్గం వైపు ద్విచక్రవాహనదారుడు వస్తున్నాడు. ద్విచక్రవాహనాన్ని బొలెరో ఢీకొని రోడ్డు పక్కనే బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఒంటిమిద్దికి చెందిన అనిల్, రమేశ్, హరి, రవి, ద్విచక్రవాహనదారుడు మారెప్పలకు తీవ్ర గాయాలయ్యాయి. 108లో చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యుల సలహాల మేరకు అనంతపురం తీసుకెళ్లారు. పట్టణ సీఐ హరినాథ్ సిబ్బందితో సంఘటనా స్థలం చేరుకుని వివరాలు ఆరా తీసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని ఒకరి దుర్మరణం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగర శివారులోని బళ్లారి రోడ్డులో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. వజ్రకరూరు మండలం రాగుల గ్రామానికి చెందిన జయన్న (60) ఉరవకొండలో ఫ్లెక్సీ షాపు నిర్వహిస్తున్నారు. భార్య ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. ప్రస్తుతం బళ్లారి రోడ్డులోని శ్రీకృష్ణనగర్‌లో నివాసం ఉంటున్నారు. ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్లడానికి ఎంపైర్ ఫంక్షన్ హాల్‌కు సమీపంలోని నమస్తే బాబాయ్ హోటల్ వద్ద ఉన్న సర్కిల్‌లో రోడ్డు దాటడానికి ప్రయత్నించారు. అంతలోనే కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. జయన్నకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రూరల్ సీఐ శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజనాసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

బర్డ్‌ఫ్లూతో కోళ్లు మృత్యువాత?

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లాలో కోళ్లకు బర్డ్‌ఫ్లూ సోకినట్లు సమాచారం. బుక్కరాయసముద్రం మండలం సిద్ధరాంపురానికి చెందిన వెంకట్రాముడు 2,600 నాటుకోళ్లను హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ నుంచి తీసుకొచ్చారు. ఫారంలో వదిలిన వారం వ్యవధిలోనే కోళ్లన్నీ మృత్యువాత పడ్డాయి. నమూనాలు తీసి పరీక్ష నిమిత్తం విజయవాడ ల్యాబ్‌కు పంపగా పాజిటివ్ తేలింది. అనుమానంతో మళ్లీ నమూనాలను విమానంలో భోపాల్ ల్యాబ్‌కు పంపారు. ఫలితాలు రావాల్సి ఉందని ఆశాఖ అధికారి ఒకరు తెలిపారు. వజ్రకరూరు మండలం కడవలకుంటలోని ఓ ఫారంలోనూ పెద్ద సంఖ్యలో కోళ్ల మృత్యువాత పడినట్లు సమాచారం. ఇదిలా ఉండగా కోళ్లఫారాల తనిఖీ నిమిత్తం శుక్రవారం విజయవాడ నుంచి పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ అమరేంద్రకుమార్ జిల్లాకు వచ్చారు. సిద్ధరాంపురంలోని కోళ్లఫారాన్ని ఆయన అధికారులతో కలిసి తనిఖీ చేశారు.

(c) eenadu